

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

02 అక్టోబర్,2024 బుధవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### శాంతియుతంగా దేవీ నవరాత్రులు

# నిర్వహించుకోవాలి



◆ అవగాహన కల్పిస్తున్న ఎస్సై భాస్కర్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 01** :శాంతియుతంగా దుర్గా ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఎస్సై భాస్కర్ రెడ్డి కోరారు. పురపాలక కేంద్రంలో మంగళవారం పోలీస్ స్టేషన్లో దుర్గా ఉత్సవ నిర్వాహకులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారికి ఉత్సవాల నిర్వహణపై ఎస్సై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని ప్రతిష్టింపజేసిన తర్వాత మండపాలలో నిర్వాహకులు పగలు రాత్రి కచ్చితంగా ఉండాలని ఆయన తెలిపారు. ఇటీవల కాలంలో ఫైబర్తో కూడిన మండపాలను ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ముఖ్యంగా దీపం వెలిగించే నేపథ్యంలో దీపం కింద బియ్యంతో పాటు ఇనుప రేకుని దానికి అడ్డంగా ఏర్పాటు చేయడం ద్వారా అగ్ని ప్రమాదం ఆవిక్షత తగ్గుతుందని ఆయన సూచించారు. మండపానికి దగ్గరలో డ్రమ్ము నిండా వాటర్ తో పాటు ఇసుక కూడా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా శబ్ద కాలుష్యం కలిగించకుండా డీజే పర్మిషన్లు ఎవరికి ఇవ్వడం లేదని ఆయన తెలిపారు మిక్సర్ తో కూడిన సౌండ్ సిస్టం ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. భక్తిశ్రద్ధలతో దుర్గా ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని ఆయన కోరారు. వీరితోపాటు ప్రొఫెషనల్ ఎస్సై వంశీ గౌడ్, ఏఎస్ఐ లో శంకర్ నాయక్, సైదిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు

# బతుకమ్మ సంబరాలు

**పెన్‌పహాడ్ అక్టోబర్ 1 ( నవ భూమి)** :పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తండాలలో పాఠశాలల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మలతో గ్రామాలలో తండాలలో భారీగా ర్యాలీలు నిర్వహించి విద్యార్థులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో భాగంగా ఊడెపుకుంట తండాలో ప్రాథమిక పాఠశాలలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశేషత గురించి పిల్లలకు పెద్దలకు వివరించినారురంగు రంగుల పూల లాగానే మనం కూడా కుల మతాలకు అతీతంగా కలిమెలిసి నడవాలి ఆయన అన్నారు. బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం విద్యార్థులతో కలసి బతుకమ్మ ఆడారు బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర సంప్రదాయ పండుగ మన ఇంటి ఆడపడుచుల పండుగ బతుకమ్మఇలాంటి గొప్ప పండుగను ముందుగానే ఇలా విద్యార్థులతో కలసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.. బతుకమ్మలో ఎలాగైతే రంగు రంగుల, రకరకాల పూవులతో అలంకరిస్తారో అలాగే మనం అందరం కుల, మత, వర్గ విబేధాలు లేకుండా కలసిమెలసి ఉండాలని ఆయన అన్నారు.అలాంటి సంప్రదాయ పండుగలను నిర్వహిస్తూ విద్యార్థులకు మన సంప్రదాయాలను తెలియజేస్తున్నా యని అల్లాడి సత్యనారాయణ అన్నారు.ఉపాధ్యాయులు పోనుగోతు యాదగిరి, పంచాయితీ కార్యదర్శి బచ్చలకూరి సతీష్, కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### ఏరియా ఆసుపత్రిలో పేద ప్రజానీకానికి

# నాణ్యమైన వైద్యం అందించాలి



◆ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 1** :మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే పేద ప్రజానీకానికి నాణ్యమైన వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని మంగళవారం సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న వైద్యం గురించి హాస్పటల్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ చుట్టుపక్కల జనాభా రోజురోజుకు పెరుగుతూ వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య పెరుగుతున్న పరిస్థితులలో ఆసుపత్రిలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా నర్సుల పోస్టులు ఖాళీగా ఉంచకుండా పోస్టులు వెంటనే భర్తీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్పత్రికి వచ్చే పేద ప్రజానికం పూర్తి వైద్యాన్ని ఇక్కడనే అందించే విధంగా ఆస్పత్రులు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. ఈమధ్య కిడ్నీ పేషెంట్లు, డయాలసిస్ రోగులు ఎక్కువ మొత్తంలో వస్తున్న పరిస్థితులలో డయాలసిస్ మిషన్లను పెంచే ప్రయత్నాలు జరగాలని ఆయన కోరారు. అంతేకాకుండా రోగులకు అందించే ఆహారం, నీళ్ల విషయంలో నాణ్యతను పాటించాలని ఆయన కోరారు. ఆస్పత్రి ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి సమావేశాలు తరచుగా నిర్వహించాలని తద్వారా ఆసుపత్రికి ఎటువంటి సౌకర్యాలు అవసరమవుతాయి అనే విషయంలో చర్చ జరుగుతుందని అటువంటి చర్చ జరగాలని జరిగే విధంగా సమావేశాలు నడపాలని ఆయన సూచించారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, గౌతంరెడ్డి, లక్ష్మినారాయణ, వినోద్ నాయక్ పాల్గొన్నారు.

### నియోజకవర్గ ఆడపడచులు బతుకమ్మ వేడుకలు

# ఘనంగా జరుపుకోవాలి



## 3 ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన బండి యమున

### యమునను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ బండి కృష్ణ



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 01 :** భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన బండి యమున ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది. గ్రామానికి చెందిన బండి మల్లేష్ కూతురైన యమున తెలంగాణ సోమవారం ప్రకటించిన తెలంగాణ డీఎస్సీ ఫలితాలలో స్కూల్ అసిస్టెంట్, ఎస్ .జి. టి, తోపాటు సోషల్ వెల్ఫేర్ అధికారిగా ఎంపికైంది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు హర్షం చేశారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్ యమున ను శాలువాలు కప్పి సన్మానించారు రానున్న రోజుల్లో మరి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు.

## హౌసింగ్ బోర్డు చైతన్య పాఠశాలలో ఘనంగా బతుకమ్మ

### ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు అందజేసిన జయంతి నర్సిరెడ్డి





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 1:** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డులోని చైతన్య పాఠశాల ఇంగ్లీష్ మీడియంలో మంగళవారం తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని నర్సరీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు అనేక పరిమాణాలలో బతుకమ్మలను ఆకర్షణగా పేర్చారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. అద్భుతంగా తయారుచేసిన బతుకమ్మలకు బహుమతులను చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.జయంతి, కరస్పాండెంట్ ఆర్. నర్సిరెడ్డిలు అందజేశారు. అనంతరం నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల నిర్వహణ ప్రకృతిని పూలను పూజించే విధానం పిల్లలకు ముందు తరాలకి ఆచార్య సంప్రదాయాన్ని అందించడంలో పాఠశాల ముందుంటుందన్నారు. ప్రకృతి పండగ అందరి జీవితాల్లో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటున్నానన్నారు. ప్రిన్సిపాల్ జయంతి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు పాఠశాల ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులు రకరకాల పూలతో అందమైన బతుకమ్మలు తయారు చేయటం అలాగే వారి జీవితాల్లో రంగురంగుల పూలతో ఆనందదాయకంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలను

# సద్వినియోగం చేసుకోవాలి

- ◆ జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మునీర్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 1 :** సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల ఒకటిన మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్, జనయేత్రి ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాక అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడపూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకొని వైద్యుల సలహాలతో మంచి మందులు వాడుతూ జీవన ప్రమాణాన్ని పెంచుకోవాలన్నారు. ప్రముఖ వైద్యులు డా.బాలాజీ, డాక్టర్ జాడి రాజు, జనరల్ సర్జన్ డాక్టర్ తులసీరామ్, జనరల్ ఫిజీషియన్, డాక్టర్ మీసా రోహిత్ మాట్లాడుతూ జనయేత్రీ ఫౌండేషన్ చేస్తున్న సేవలను గుర్తించి సభ్యులుగా చేరి తమ సంస్థకు చేయూతనివ్వాల్సిందిగా కోరారు. దంత వైద్యులు నాగు నాయక్, కంటి వైద్యులు వికాస్ కుమార్ రోగులను పరిశీలించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ల్యాబ్ టెక్నీషియన్లు రమణారెడ్డి, యాదగిరి, కృష్ణ, ఉచితంగా బీపీ, షుగర్ థైరాయిడ్ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్ లావూరి రవినాయక్, అసోసియేట్ అధ్యక్షులు దోమకొండ సుధాకర్ ఉపాధ్యక్షులువడ్డే రాజు సంయుక్త కార్యదర్శి నూకల వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డైరెక్టర్లు పల్రెడ్డి కృష్ణారెడ్డి, పొదిలి శ్రీనివాస్, కామిశెట్టి సత్యనారాయణ, బీరపువ్వ నాగేశ్వరరావు, కోడిరెక్క మల్లయ్య, జంజిరాల. ఇద్దయ్య, పరంగి సైదులు, గడగోజు అశోకచారి,జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు షాహిర్, చరణ్, రఫీ, రాఘవ, ఫహీం, పాండు, మణికంఠ పాల్గొన్నారు

### డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం అందజేత

- ◆ సమాజ సేవలో సహాయం అందజేయడంలో తనకు తానే సాటి
- ◆ డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు



**హుజూర్‌నగర్ నవభూమి ప్రతినిధి :** హుజూర్ నగర్ పట్టణంలో అనారోగ్యంతో 14వ వార్డులో మోదాల శమ్మమ్మ, చనిపోవడం జరిగింది. , మనవడు మోదాల నవీన్, కుటుంబానికి మేమున్నామని ధైర్యం చెప్పిన డి ఎస్ ఆర్ టెస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన వంతు సహాయంగా రైస్ బ్యాగ్ ఆ కుటుంబానికి అందజేశారు . హుజూర్ నగర్ నియోజకవర్గంలో ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయలు అందిస్తూ,అత్యవసర సమయంలో ఎవరికి రక్తం అవసరమైన డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున అందిస్తూ రోడ్డుప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ ప్రజల మన్నలను అదరభిమానాలును దగ్గుపాటి బాబురావు పొందుతున్నాడు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ డిఎస్ఆర్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్న తనకు అంబేద్కర్,మదర్ తెరిస్సాలు ఆదర్శమని భవిష్యత్తులో కూడా ట్రస్ట్ తరఫున సేవ కార్యక్రమాలు తప్పకుండా నిర్వహిస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడ్డమే తన వ్యక్తిత్వం అని, పుట్టినప్పుడు ఏమి తీసుకురాము,పోయేటప్పుడు మంచి పేరు తప్ప ఏమి తీసుకుపోము అని బాబురావు అన్నారు. ఈ కార్యక్రమంలో,నెమ్మోజు చంటి, గొర్రె వీరబాబు, తుపాకుల శ్రీను, అలవాల నరేష్, గోవిందు కొండలు, రాళ్ళబండి మంగమ్మ, పెద్దారపు సాయమ్మ, మోదాల నవీన్ పాల్గొన్నారు

### నియోజకవర్గ ఆడపడుచులు

# బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకోవాలి

- ◆ ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ అక్టోబర్ అక్టోబర్ 1 :** మిర్యాలగూడ నియోజకవర్గ ఆడపడుచులు అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎస్ఆర్ డిజి, డౌ హిల్ స్కూల్లలో బతుకమ్మ వేడుకల్లో బిఎల్ఆర్ విద్యార్థులతో కలిసి బతుకమ్మను పూజించి బతుకమ్మ ఆడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ వేడుకలను ముందుగానే ఇలా చిన్నారులతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. బుధవారం నుండి ప్రారంభమయ్యే ఎంగిలి పూల బతుకమ్మతో మొదలు సద్దుల బతుకమ్మ వరకు జరిగే 9 రోజుల బతుకమ్మ ఉత్సవాలను మిర్యాలగూడ నియోజకవర్గ ఆడపడుచుల అందరూ ఎలాంటి ఆటంకాలు లేకుండా ఘనంగా జరుపుకోవాలని కోరారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఆడపడుచులకు ప్రజలకు అందరికీ ముందస్తు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, ప్రముఖ రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, కాంగ్రెస్ నాయకులు , బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## సంబరాలలో పాల్గొన్న విద్యార్థులు







**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 01 :**భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం కృష్ణవేణి పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరై యువలతో బతుకమ్మలను పేర్చి తోటి విద్యార్థులతో కలిసి ఆటపాటలు తో బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. అనంతరం బతుకమ్మలను స్థానిక పెద్ద చెరువులో వేసిబతకమ్మ సంబరాలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, డైరెక్టర్ వంగూరు స్వాతి, ప్రిన్సిపల్ విశ్వనాథ్, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు. పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మ సంబరాలను ఉల్లాసంగా పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు బతుకమ్మలను పెంచు ఆటపాటలతో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజారెడ్డి, ఉపాధ్యాయులు నరసింహారావు , అనిత తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ మిర్యాలగూడలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి అక్టోబర్ 1:**-బుధవారం ఉదయం 7:30 గంటలకు జాతి పిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డు గాంధీ విగ్రహం వద్ద వేడుకలు నిర్వహించిన అనంతరం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఒక ప్రకటనలో కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా మండలాలలో, గ్రామాలలో గల ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, రాజకీయ నాయకులు పార్టీలకతీతంగా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఏరియా ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్, డాక్టర్స్ కాలనీలలో నిర్వహించబోయే స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో అందరూ పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా ప్రతిఒక్కరిని ఆహ్వానితులన్నారు.

## స్కూల్ బస్ బ్రేక్ ఫెయిలై గోడను

# 10మంది విద్యార్థులకు గాయాలు

◆ గాయపడిన విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 1 :-** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో మంగళవారం బ్రేక్ ఫెయిలయ్యి అదుపు తప్పిన సిటీ సెంట్రల్ స్కూల్ బస్ గోడను ఢీ కొట్టగా బస్సులోని 20మందిలో 10 విద్యార్థులు గాయపడ్డారు. గాయపడ్డ విద్యార్థులను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. విద్యార్థులు అవాంతిపురం ఆలయాల్లో దైవదర్శనం చేసుకుని తిరిగి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే ఆసుపత్రికి చేరుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ విద్యార్థులకు వెంటనే వైద్యం అందించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, వైద్యులకు సూచించారు.గాయపడ్డ విద్యార్థులు, వారి తల్లితండ్రులతో మాట్లాడి నేను తోడుగా ఉన్నానని వారికి ధైర్యం ఇచ్చారు.అనంతరం స్కూల్ యాజమాన్యానికి ఫోన్ చేసి విద్యార్థులు గాయపడి ఇంత సమయం అవుతున్నా ఇంతవరకు మీరు ఎందుకు రాలేదని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.చిన్న పిల్లల స్కూల్



బస్ ఫిట్నెస్ సరిగా లేకుండా ఎలా నడుపుతున్నారని వారిపై మండిపడ్డారు.అనంతరం విద్యార్థులకు అందరికీ దగ్గరుండి ఎక్స్ రే తీయించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఎప్పటికప్పుడు మాకు పరిస్థితులను తెలపాలని డాక్టర్లకు ఆదేశించారు. ఏదైనా అత్యవసరమైతే ప్రైవేటు ఆసుపత్రికి తరలించమని ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# నేటికీ జాడలేని రైతు భరోసా

**నల్లగొండ సెప్టెంబర్ 30 (నవభూమి):** వ్యవసాయంలో రైతులకు వానకాలం సీజన్ కీలకం. తరితోపాటు మెట్ట పంటలతో భూములన్నీ సాగులోకి వస్తాయి. ఏప్రిల్లో భూములను చదును చేయడం, ఆ తర్వాత దుక్కులు దున్నడంతో మొదలయ్యే వానకాలం సీజన్ సెప్టెంబర్తో ముగుస్తుంది. అక్టోబర్ నుంచి యాసంగి సీజన్ మొదలవుతుంది. సోమవారంతో వానకాలం సీజన్ ముగిసినా వ్యవసాయంలో కీలకమైన సాగునీటి విడుదల, రైతు భరోసా, రుణమాఫీ, కొత్త రుణాల జారీ వంటి విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండిచెయ్యి చూపింది. గతంలో కేసీఆర్ సర్కార్లో రైతుల అవసరాలకు తగ్గట్లుగా ప్రభుత్వం ఎంతో తోడ్పాటును అందించింది. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారు మాటలకే పరిమితమై క్షేత్రస్థాయిలో రైతుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అందని రైతు భరోసావ్యవసాయాన్ని పండుగలా మార్చాలన్న ఉద్దేశ్యంతో కేసీఆర్ సర్కార్ 2018 వానకాలం సీజన్ నుంచి రైతుబంధు పేరుతో పెట్టుబడి సాయానికి శ్రీకారం చుట్టింది. తొలుత ఎకరాకు రూ.4వేల చొప్పున ప్రారంభించి తర్వాత రూ.5వేలకు పెంచింది. ఏటా రెండు సీజన్లల్లో రైతుబంధు డబ్బును నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తూ వచ్చింది. 2023 వానకాలంలో పట్టాదారు పాస్పుస్తకం ఉన్న ప్రతి రైతుకూ ఎకరాకు రూ.5వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. వరుసగా 11వ సీజన్%ా% గత వానకాలంలో ఉమ్మడి జిల్లాలోని 11లక్షల మంది రైతులకు రూ.1,300 కోట్లను పెట్టుబడి సాయంగా వారి ఖాతాల్లో జమ చేసింది. గతేడాది జూన్ 26 మొదలు చివరి రైతు వరకు సాయం అందించింది. క్రమం తప్పకుండా రైతుబంధు డబ్బు జమ చేయడంతో రైతులు సాగులో నిలదొక్కుకోగలిగారు.2014.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి ఉమ్మడి జిల్లాలో 13లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగు అయ్యేవి. పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతుబంధుకుతోడు నిరంతర ఉచిత విద్యుత్, సాగునీటి కల్పనకు కేసీఆర్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వడంతో 22లక్షల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. కాగా, ఇప్పుడు పంటల సాగు ఆరంభంలో కీలకమైన రైతు బంధుపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష గట్టినట్లు వ్యవహరిస్తున్నది. రైతుబంధును రైతుభరోసాగా పేరు మార్చి ఎకరాకు వచ్చే సాయాన్ని కూడా 7,500 రూపాయలకు పెంచుతామని ప్రకటించినా.. వానకాలం సీజన్ ముగిసే వరకు కూడా అందించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ప్రకారం రైతుభరోసా అందిస్తే రూ.2వేల కోట్లకు అటూఇటుగా రైతులకు దక్కేవి. ఇప్పుడు యాసంగి సీజన్ కూడా షురూ అవడంతో అసలు రైతుభరోసా ఇస్తారో, లేదోనన్నది ప్రశ్నార్థకంగా మారింది.కొత్తగా పంట రుణాలేవి వానకాలంలో సీజన్లో ప్రభుత్వ తీరుతో బ్యాంకులు కూడా తీవ్ర అయోమయంలో పడ్డాయి. రుణమాఫీపై స్పష్టత లేకపోవడంతో బ్యాంకులు రైతులకు కొత్తగా పంట రుణాలు ఇవ్వడంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. దాంతో వార్షిక రుణ ప్రణాళికలో సగం మాత్రమే పంట రుణాలు రైతులకు అందాయి. వాటిల్లోనూ చాలా వరకు రుణమాఫీ జరిగిన రైతులకే కొత్త రుణాలు ఇచ్చాయి. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతుల్లో మెజార్టీ భాగం కొత్తగా పంట రుణాలకు నోచలేదు.ఓవైపు పెట్టుబడి సాయంగా అందాల్సిన రైతు భరోసా డబ్బులు రాక%ా% కొత్తగా పంట రుణాలు లేక రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లీడ్బ్యాంక్ అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో ఈ



సీజన్లో రూ.18,469 కోట్ల పంట రుణాలకు గానూ కేవలం రూ.9,100 కోట్ల మేరకే జారీ చేశారు. లక్ష్యంలో 50 శాతమే కొత్త పంట రుణాలు అందాయి. ఎన్నో ఆశలు పెట్టుకున్న రుణమాఫీ కాక, రెగ్యూలర్గా రావాల్సిన రైతుభరోసా అందక, కొత్త పంట రుణాలు లేక వానకాలం అంతా రైతులకు నిరాశే మిగిలింది.సగంలోనే నిలిచిన రుణమాఫీ కాంగ్రెస్ సర్కార్ ఆర్భాటంగా ప్రకటించిన 2లక్షల రుణమాఫీ సగంలోనే నిలిచిపోయింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మొత్తం 6 లక్షల మంది రైతులు రుణమాఫీకి అర్హులుగా ఉంటారని అంచనా వేసినా, ఆచరణలో మాత్రం 3.39లక్షల మందికే వర్తింపజేశారు. ఇంకా రెండున్నర లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారు. చెప్పులు అరిగేలా అధికారులు, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. రేషన్ కార్డు ప్రమాణికంగా తీసుకోవడంతో అర్హులైన రైతులెందరో రుణమాఫీకి దూరమయ్యారు. రుణమాఫీ కానీ రైతులకు భరోసా ఇచ్చే వారే కరువయ్యారు. రేషన్కార్డు లేని వారి విషయంలో కుటుంబ నిర్ధారణ సర్వే పేరుతో నెలన్నర రోజులుగా కాలయాపన చేస్తున్నారు.ఆధార్ కార్డు, పట్టాదారు పాస్పుస్తకం, బ్యాంకు అకౌంట్ నెంబర్లల్లో తప్పుల సవరణ, పేర్లలో తేడాల సవరణతోనూ వేలాది మంది రైతు బంధుకు దూరమయ్యారు. వారి వివరాల సేకరణ ఎప్పుడన్నది ప్రభుత్వం చెప్పడం లేదు. దాంతో రైతులంతా తీవ్ర ఆగ్రహంతో ఉమ్మడి జిల్లా అంతటా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇదే సమయంలో గతంలో కేసీఆర్ సర్కారు లక్ష రుణమాఫీలో భాగంగా ఉమ్మడి జిల్లాలో రూ.99,999 వరకు రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. ఆ మేరకు 4.08 లక్షల మంది రైతులకు రూ.2,159 కోట్లను రుణమాఫీ చేసింది. కానీ నేటి కాంగ్రెస్ సర్కార్ 2 లక్షల వరకు రుణమాఫీ చేసినా రైతుల సంఖ్య 3.39లక్షలకు దాటకపోవడం గమనార్హం. దాంతో మిగతా వారికి రుణమాఫీ ఎప్పుడన్నది తెలియని పరిస్థితి నెలకొంది.సాగునీటికి తప్పని రణం ప్రకృతి కరుణించి కృష్ణానది ఉప్పొంగినా ఆ నీటిని సాగు అవసరాలకు మళ్లించడంలోనూ ప్రభుత్వం వైఫల్యం కొట్టిచ్చినట్లు కనిపించింది.